ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 1 | సంచిక: 312 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 19 ఫిబ్రవరి 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్



బీజేపీ జాతీయాధ్యక్షుడిగా జేపీ నడ్డా పదవీకాలం పొడగింపు 2లో..

# తెలంగాణ అభివృద్ధికి త్వరలో 2050 మెగా మాస్టర్ ప్లాన్



## హైదరాబాద్ లాంటి మరో నగరాన్ని నిర్మిస్తాం
### సీఎం రేవంత్ కీలక ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (ప్రభాత ఉదయం): అగ్నిమాపక శాఖ రాష్ట్ర ప్రధానకార్యాలయం ప్రారంభం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి త్వరలో 2050 మెగా మాస్టర్ ప్లాన్ తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. గచ్చిబౌలి పరిధి నానక్ రామ్ గూడ వద్ద ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన అగ్నిమాపక శాఖ రాష్ట్ర ప్రధాన కార్యాలయం, కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అగ్ని ప్రమాదాలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రూ.17 కోట్ల క్రెడాయ్, 15వ ఆర్థిక సంఘం నిధులతో 29,653 చదరపు అడుగుల విస్తీర్ణంలో 6 అంతస్తుల్లో ఈ భవనాన్ని నిర్మించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. గత ముప్పై ఏళ్లలో రాజకీయాలు ఎలా ఉన్నా హైదరాబాద్ నగర అభివృద్ధి కొనసాగిందని అన్నారు. అందుకే హైదరాబాద్ నగరం పెట్టుబడులకు అనువైన ప్రాంతంగా మారిందని అన్నారు. ప్రమాదం జరిగినపుడు అందరికంటే ముందుండేది ఫైర్ డిపార్ట్ మెంట్. ప్రజల రక్షణ కోసం ఫైర్ సిబ్బంది ప్రాణాలకు తెగించి పోరాడుతారని కితాబు ఇచ్చారు. ప్రపంచంతో హైదరాబాద్ నగరం పోటీ పడుతోంది. నగరంలో శాంతి భద్రతలు సరైన విధంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయన్నారు. హైదరాబాద్ నగరం పెట్టుబడులకు అనువైన ..మిగతా 2లో






# గిరిజనులకు గుడ్‌న్యూస్
## ప్రభుత్వం కీలక నిర్ణయం

భద్రాచలం, ఫిబ్రవరి 18 (ప్రభాత ఉదయం): గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రతి మండలంలో పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. పండ్ల తోటలు, ఆయిల్ పామ్ గిరిజన రైతులకు సాగు కోసం అధిక శాతం నిధులు, ఆర్థిక వెసులుబాటు ఇవ్వబడుతుంది. ఆ దిశగా జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కృషి చేయాలని అన్నారు. భట్టి విక్రమార్క ఆదివారం జిల్లాలోని భద్రాచలం ఐటీడీఏ పాలకవర్గ సమావేశానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపుల్లోని మహిళలకు వడ్డీలేని రుణాలు అందజేస్తామన్నారు. గిరిజన రైతుల సాగును ప్రోత్సహించేందుకు ఇందిర జల ప్రభ పథకాన్ని మళ్లీ ప్రారంభించాలని, అందుకు అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు గిరిజనులకు, వారి పిల్లలకు మెరుగైన విద్య, వైద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఐటీడీఏ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మారుమూల గిరిజన గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, ఏఎన్ఎంలు, అంబులెన్స్‌ల కొరత ఉందని సీఎం పేర్కొన్నారు. అధికారులు స్థానిక నిరుద్యోగ గిరిజన యువకులను కాంట్రాక్టు పద్ధతిలో నియమించి గిరిజనులకు వైద్యసేవలు అందించి, 24గంటలూ అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. భద్రాచలం ఐటీడీఏ పీఓ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన గిరిజన కుటుంబాలందరికీ అందుతున్నాయన్నారు. ఎంపీ కవిత, ఎమ్మెల్యేలు రాందాస్‌నాయక్, పీ వెంకటేశ్వర్లు, డాక్టర్ టీ వెంకట్‌రావు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, కొత్తగూడెం, ఖమ్మం కలెక్టర్లు డాక్టర్ ప్రియాంక అల, వీపీ గౌతం, ఎస్పీ బీ రోహిత్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



డ్రా లో గెలిచిన రైతులకు వెండి బిల్లలను బహుకరిస్తున్న శేఖర్ రెడ్డి, జీవి సుబ్బారెడ్డి లు

అగ్రిటెక్ సౌత్ 2024 లో పాల్గొన్న రైతులు

# అగ్రి టెక్ సౌత్ -2024 ప్రదర్శనకు విశేష స్పందన

### ప్రదర్శనను తిలకించిన సుమారు పదివేల మంది రైతులు
### ప్రకృతిని కాపాడింది అన్నదాత: సిఐఐ ఛైర్మన్ శేఖర్ రెడ్డి
### రైతుకు అన్ని వసతులు కల్పిస్తే వ్యవసాయంపై యువత మొగ్గు
### యువతను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 18( ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆవరణలో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియ ఇండస్ట్రీస్ సహకరముతో 4వ సారి నిర్వహించబడుచున్న "అగ్రి టెక్ సౌత్ -2024" ప్రదర్శన కు విశేష స్పందన లభించింది. ఆదివారం వచ్చిన అగ్రి టెక్ సౌత్ -2024" ప్రదర్శనను కు వివిధ జిల్లాల నుండి అనేక మంది రైతులు సందర్శించి సిఐఐ చైర్మన్ శేఖర్ రెడ్డి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవసాయ విభాగము సీజీఎం శాంతన్, కోరమాండల్ తెలుగు రాష్ట్రాల ఉపాధ్యక్షులు జివి సుబ్బారెడ్డి లో రైతులతో ముఖాముఖి చర్చలు పాల్గొని రైతుల నుంచి క్షేత్రస్థాయిలో వస్తున్న సమస్యలు వాటిని అధిగమించటానికి శాస్త్రవేత్తల సూచనలు సలహాలను మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ..మిగతా 2లో

# పంజాబ్‌లో ఒంటరి పోరు
## కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18( ప్రభాత ఉదయం): పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) జాతీయ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. పంజాబ్‌లో కాంగ్రెస్ పార్టీ, ఆప్ వేర్వేరుగా.. ఒంటరిగానే లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగాలని ఓ ఒప్పదం చేసుకున్నట్లు వెల్లడించారు. పంజాబ్‌లో ఇరు పార్టీలు ఒంటరిగా పోటీ చేయటంపై ఎటువంటి అభిప్రాయ బేధాలు లేవని స్పష్ట చేశారు. సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆదివారం కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేఖ్ సింఘ్వీ నివాసంలో ఏర్పాటు చేసిన లంచ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ సమయంలో అరవింద్ కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడారు. 'ఇరు పార్టీల ఒప్పందం ప్రకారమే పంజాబ్‌లో ఒంటగా పోటీ చేస్తున్నాం. ఈ విషయంలో ..మిగతా 2లో



2

యూపీలో రాహుల్ జోడో యాత్ర..
## పోటీగా కేంద్రమంత్రి స్మృతి ఇరానీ సభ

# సూర్యాపేటలో మరో గురుకుల విద్యార్థిని ఆత్మహత్య



వారం వ్యవధిలో ఇద్దరు విద్యార్థులు దుర్మరణం

సూర్యాపేట, ఫిబ్రవరి 18( ప్రభాత ఉదయం):సూర్యాపేటలో జిల్లాలో మరో గురుకుల విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. గురుకులంలో చదువుతోన్న ఇంటర్మీడియట్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న వారం రోజుల వ్యవధిలోనే పదో తరగతి విద్యార్థిని బలవన్మరణానికి ..మిగతా 2లో

# ప్రస్తుత హైకోర్టును తరలించొద్దు

**వ్యవసాయ యూనివర్సిటీ భూములలో హైకోర్టు భవన నిర్మాణం సరియైనది కాదు**

**ప్రతి సీఎం ప్రజల కోసం ఆలోచించాలి కానీ, రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం ఆలోచించడం సరైనది కాదు**

**కోర్టు లాయర్స్ లీగల్ డిస్టిక్ ఫోరం**



ప్రస్తుత చారిత్రాత్మక తెలంగాణ హై కోర్టు లాయర్స్ లీగల్ లాజిస్టిక్ ఫోరమ్ అధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 18(నమస్తే ఉదయం) చారిత్రాత్మక భవనంలో ప్రస్తుతం కొనసాగుతున్న తెలంగాణ హైకోర్టు ను తొలగించరాదని హైకోర్టు లాయర్స్ లీగల్ లాజిస్టిక్ ఫోరం ప్రభుత్వాన్ని కోరింది. హై కోర్ట్ పరిరక్షణ కొరకు లాయర్స్ లీగల్ లాజిస్టిక్ ఫోరమ్ నడుంకట్టింది. ప్రస్తుత చారిత్రాత్మక హై కోర్టు భవనము ను వదిలి, నగరానికి దూరముగా ఉన్న ప్రేమవతి పేటకు తరలించడం అన్యాయం అని, న్యాయవాదులను సంప్రదించకుండా ఏక పక్షముగా రాష్ట్ర ప్రభుత్వం, హై కోర్ట్ చీఫ్ జస్టిస్ నిర్ణయించడం ను తొందర పాటు చర్యగా అభివర్ణిస్తూ గన్ ఫౌండ్రీ లోని ప్రెస్ క్లబ్ లో నగరానికి చెందిన వివిధ కోర్టు ల్లో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయ వాదులు ఒక రౌండ్ టేబుల్ సమావేశం ను ఏర్పాటు చేసి నిలదీశారు. అందరూ వక్తలు, బలముగా ఇంకో 100 ఏండ్ల వరకు సేవ చేసే భవనం ను వదిలి కొత్తది కట్టవలసిన అవసరం ఏముందని ప్రశ్నించారు. హై కోర్ట్ లో పార్కింగ్ సమస్య పరిష్కారం కొరకు మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ కాంప్లెక్స్ కట్టాలని హై కోర్ట్ గత 20 ఏండ్ల నుండి ప్రభుత్వాన్ని కోరుతున్న ఏ ప్రభుత్వం కూడా పైసా ఇవ్వలేదని, 2009 లో హై కోర్ట్ ఆర్డర్ ఉన్నదని, మూసీ నది పై వంతెనలు కట్టి వాటి పై పార్కింగ్ ఏర్పాటు చేయాలని హై కోర్ట్ చెప్పినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించిందని వక్తలు అభిప్రాయ పడ్డారు. ఈ సమస్య పై బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ నోరు మెదపలేదని వాపోయారు.ఇప్పటి కైన కాంప్లెక్స్ కట్టాలని డిమాండ్ చేశారు. హై కోర్ట్ తరలింపు వెనుక రాజకీయ కుట్ర ఉందని , కొందరు అధికార పార్టీ నాయకుల రియల్ ఎస్టేట్ ప్రయోజన ల కొరకు హై కోర్ట్ ను తరలిస్తున్నారని, ముఖ్య మంత్రి కి ఈ విషయము లో ప్రత్యేక ఆసక్తి, సొంత ఎజెండా ఉందని ... ముఖ్య మంత్రి హోదాలో ఉన్న వ్యక్తి స్వార్థ ప్రయోజనాల కొరకు న్యాయవాదులు, ప్రజలను ఇబ్బందికి గురి చేయడం తప్పని ఎలుగెత్తరు. ఉప ముఖ్య మంత్రి చెప్పినట్లు, రాష్ట్ర ప్రభుత్వ%శీ% రియల్ ఎస్టేట్ రంగానికి అధిక ప్రాముఖ్య తను ఇస్తుందని చెప్పడము లో ...తరలింపు లో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు లాభం చేకూర్చడం కోసమే తరలింపు ను ముందు కు తీసుకొచ్చారని ఆరోపించారు. హై కోర్ట్ మొదటి అంతస్తుల్లోరెండు మూడు కోర్టు ల్లో వర్షం నీరు కారాడా నికి కారణం, అధికారుల నిర్లక్ష్యమే కారణమని , హై కోర్ట్ లో శాశ్వత సివిల్ ఇంజనీర్ లేదని, దీంతో భవన నిర్వాహన లేక రూఫ్ లో తూట్లు పొడిచారని, అందుకే వర్షం పడినప్పుడు కురుస్తుందని గుర్తు చేశారు. ఒక రిపోర్ట్ ప్రకారం హై కోర్ట్ మొదటి అంతస్తు రూఫ్ ను తొలగించి ఆర్ సి సి తో రూఫ్ వేయాలని ప్రతిపాదించారని , ఆ పని చేస్తే హై కోర్ట్ లో ఎటువంటి లీకేజీ కి ఆస్కారం ఉండదన్నారు. ప్రస్తుత హైకోర్టు భవన లీకేజీ, పార్కింగ్ రెండు సమస్యలను పరిష్కరించడం చేత కాక...గొరుతో పొయ్యే దానికి రోకలి దాకా తెచ్చారని పేర్కొన్నారు. ప్రస్తుతము 16 ఎకరాల స్థలం హై కోర్ట్ కు నగరం నడిబొడ్డులో ఉందని , దేశం లోని ఏ హై కోర్టు కు లేనంత స్థలం ఉందని గుర్తు చేశారు. భూసేకరణ లాండ్ చేస్తే మరో రెండు ఎకరాల స్థలం వస్తుందన్నారు. మనసు ఉంటే మార్గం లేదా అన్నట్లు.....అన్ని సౌకర్యాలు 18 ఎకరాల్లో చేసుకోవచ్చు అని సమావేశం అభిప్రాయ పడినది. ప్రతి ముఖ్య మంత్రి కి రియల్ ఎస్టేట్ వ్యాపారి అని గుర్తు చేస్తూ...వారికి హై కోర్టు తరలింపు యే వారి ముందు ఉన్న ప్రధాన మైన సమస్య అని, క్రింది కోర్ట్ ల్లో సొంత భవనాలు లేక అద్దె కొంపల్లో నడుస్తున్నాయని, కనిషం మహిళ న్యాయవాదులకు, మహిళా సిబ్బందికి టాయిలెట్ లు లేవు అని గుర్తు చేస్తూ ఎంతో భాదలు భరిస్తూ పని చేస్తున్నారని సమావేశంలో పాల్గొన్న కమిటీ అభిప్రాయ పడింది. కొత్త హై కోర్టు నిర్మాణం కొరకు 800 నుండి 1000 కోట్లు ఖర్చు అవుతుందిని అంచనా వేస్తూ...ఆ నిధులు క్రింది కోర్ట్ ల అభివృద్ధికి ఉపయోగించాలని తీర్మానించారు.. వ్యవసాయ, ఉద్యాన వన యూనివర్సిటీ భూములు బలవంతముగా లాక్కొని హై కోర్ట్ భవనం కట్టడం భావ్యం కాదని, అటు రైతులకు, వ్యవసాయ పరిశోధనలకు తీవ్ర నష్టం కలిగించిన వారం అవుతామని న్యాయవాదులు పేర్కొంటూ...ఇప్పుడు కిలో బియ్యం 80 రూపాయలు పాకింది అని, భవిష్య త్తులో పరిశోధనకు ఆటంకం కలిగిస్తే, తెలంగాణ రాష్ట్ర ప్రజలు అన్నమో రామచంద్ర అని అడుకున్నే పరిస్తితి ఏర్పడు తుందని అభిప్రాయ పడ్డారు. హై కోర్ట్ భవనం హైదరాబాద్ కు ప్రతిష్ట , షందార్ అని పేర్కొంటూ ఇలాంటి శిలా భవనం మరొకటి ఇప్పుడు కట్టడానికి కుదరదని పేర్కొంటూ, హై కోర్ట్ ను ఇక్కడే కొనసాగించాలని జీ వో 55 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం లో గల బయో డైవర్సిటి లోని పార్కు ను, పరిశోధన భూములను నేల మట్ట%శీ% చేయడానికి ఏ ముందు చూపు ఉన్న వారు అంగీకరించని తెలిపారు. 100 ఎకరాల బయో డైవర్సిటి భూమి విలువ 6 లక్షల కోట్లు ఉంటుంది అని, అవి హైదరాబాద్ ప్రజల ఊపిరి తిత్తులు అని పేర్కొంటూ, హైదరాబాద్ ప్రజలకు విలువైన ఆక్సిజన్ వాయువును అందిస్తున్నాయని చెప్పారు. బడుగు బలహీన, మహిళ న్యాయవాదులు హై కోర్ట్ తరలింపు తో వృత్తికి దూరం అవుతారని భాదను వ్యక్తం చేస్తూ..కార్పొరేట్ ఆఫీస్ లకు మేలు చేయాలి అనే వాదనను ఖండించారు.తరలింపు వెనుక ఉన్న కుట్రను ప్రతి న్యాయవాదికి తెలియ జేయలని సమావేశం అభిప్రాయ పడుతూ, మరిన్ని సభలు సమావేశాలు ప్రతి కోర్ట్ లో ఏర్పాటు చేయాలని, ప్రత్యక్ష పోరాటానికి న్యాయవాదులు రంగం లోకి దిగాలని ముక్త కంఠంతో కోరారు. ప్రతి బార్ అసోసియేషన్ హై కోర్ట్ తరలింపు ను వ్యతిరేకిస్తూ తీర్మానాలు చేయాలని హై కోర్ట్ పరిరక్షణ సమితి ఇచ్చిన పిలుపును అందుకోవాలని కోరారు. అందరికీ అందు బాటు లో ఉన్న ప్రస్తుత హై కోర్టు తరలింపును తుగ్లక్ చర్య గా అభివర్ణించారు. చీఫ్ జస్టిస్ బిల్డింగ్ కమిటీ రిపోర్ట్ ఇవ్వక ముందే, హై కోర్ట్ తరలింపు ను ప్రస్తావించడం ఖండించారు. కొన్ని న్యాయవాదుల సంఘాలు రియల్ ఎస్టేట్ మాఫియా తో కుమ్మక్కై , పేద న్యాయవాదుల ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారన్నారు. హైకోర్టు భవన తరలింపును ప్రోత్సహించే వారిని ఎండగట్టాలని కొరారు. పోరాటాన్ని ఉదృతం చేయాలని, యూనివర్సిటీ లో ఉద్యమం చేస్తున్న విద్యార్థులకు మద్దతు తెలుపుతూ అటు యూనివర్సిటీ భూములను, ఇటు హై కోర్ట్ ను రక్షించాలని పిలుపును ఇచ్చారు.



## బీజేపీ జాతీయాధ్యక్షుడిగా జేపీ నడ్డా పదవీకాలం పొడగింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి, 18 (ప్రభాత ఉదయం): బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా పదవీకాలాన్ని పొడగింపుపై బీజేపీ జాతీయ మండిలి ఆమోదం తెలిపింది. జూన్, 2024 వరకు ఆయన పదవినీ పొడగించారు. గతంలో కూడా ఇలాగే పలుమార్లు జేపీ నడ్డా నాయకత్వాన్ని బీజేపీ పెంచుతూ వస్తోంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా జనవరిలో ప్రకటించిన ఈ నిర్ణయానికి ఆదివారం పార్టీ జాతీయ కౌన్సిల్ ఆమోదం లభించింది. అంతేకాకుండా పార్లమెంటరీ బోర్డు ఆమోదానికి లోబడి స్వతంత్రంగా ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే అధికారాన్ని జేపీ నడ్డాకు కట్టబెట్టారు. న్యూఢిల్లీ వేదికగా బీజేపీ జాతీయ కౌన్సిల్ మీటింగ్ జరుగుతోంది. ఈ మీటింగ్ రెండో రోజు ఈ నిర్ణయం వచ్చింది. 2024 లోక్‌సభ ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో వ్యూహాలు చర్చించేందుకు పార్టీ ముఖ్యనేతలు సమావేశమయ్యారు. అమిత్ షా కేంద్రమంత్రి అయ్యాక 2019లో బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలను చేపట్టారు. నడ్డా 2020లో పూర్తిస్థాయి పార్టీ అధ్యక్ష పదవిని చేపట్టారు. జనవరి నెలలో అమిత్ షా మాట్లాడుతూ.. జేపీ నడ్డా పదవీ కాలాన్ని పొడగిస్తున్నట్లు చెప్పారు. ఆయన నాయకత్వంలోనే బీజేపీ పలు విజయాలను నమోదు చేసిందని అన్నారు. శనివారం బీజేపీ కౌన్సిల్ మీటింగ్‌లో జేపీ నడ్డా మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో బీజేపీ 370 కంటే ఎక్కువ సీట్లను గెలిచేలా, ఎన్డీయేకు 400 సీట్లు దాటేలా బీజేపీ కార్యకర్తలు, నేతలు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## యూపీలో రాహుల్ జోడో యాత్ర.. పోటీగా కేంద్రమంత్రి స్మృతి ఇరానీ సభ

రాయ్‌బరేలి, ఫిబ్రవరి 18( ప్రభాత ఉదయం): ఉత్తరప్రదేశ్‌లో ఒక్కరోజు విరామం తరువాత భారత్ జోడో యాత్రను ప్రారంభించారు రాహుల్‌గాంధీ. ప్రయాగ్‌రాజ్‌లో యాత్ర కొనసాగింది. ఈనెల రాయ్‌బరేలిలో భారత్ జోడో యాత్రలో ప్రియాంకాగాంధీ కూడా పాల్గొంటారు. సోమవారం అమేథీలో పర్యటిస్తారు రాహుల్. ఇదే సమయంలో కేంద్రమంత్రి స్మృతి ఇరానీ కూడా అమేథీలో సభ నిర్వహిస్తున్నారు. యూపీలో మూడో రోజు రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయయాత్ర కొనసాగింది. ప్రయాగ్‌రాజ్‌లో పర్యటించారు రాహుల్. ఓపెన్ టాప్ జీపుపై ప్రజలకు అభివాదం చేశారు రాహుల్‌గాంధీ. భారత్ జోడో న్యాయయాత్రకు భారీగా కాంగ్రెస్ కార్యకర్తలు తరలివచ్చారు. కేంద్ర ప్రభుత్వం విధానాలపై విమర్శలు గుప్పిస్తూ ముందుకు సాగుతున్నారు రాహుల్‌గాంధీ. ప్రయాగ్‌రాజ్‌లో భారత్ జోడో న్యాయ యాత్ర సందర్భంగా, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ, రామమందిరం ప్రాణ ప్రతిష్ఠకు OBC, ST/SC వ్యక్తులను పిలవలేదని మండిపడ్డారు. అమితాబ్ బచ్చన్, ఐశ్వర్య బచ్చన్, ప్రధాని నరేంద్ర మోదీ లాంటి వారు మాత్రమే పాల్గొన్నారన్నారు. ఆ 73 శాతం మంది ఉన్న బలహీన వర్గాల్లో ఒక్కరికి కూడా అవకాశం కల్పించలేదని ఆరోపించారు.. రాహుల్‌గాంధీ జోడో యాత్ర ఈనెల 20వ తేదీన రాయ్‌బరేలి లోకి ప్రవేశిస్తుంది. సోనియాగాంధ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గం నుంచి వచ్చే ఎన్నికల్లో ప్రియాంకాగాంధీ బరిలో ఉంటారని ప్రచారం జరుగుతోంది. రాయ్‌బరేలిలో భారత్ జోడో యాత్రకు ప్రియాంకాగాంధీ కూడా హాజరవుతారు. రాయ్‌బరేలిలో ప్రియాంక విజయం కోసం వ్యూహం రచిస్తున్నారు రాహుల్. ఈనెల 21వ తేదీ వరకు యూపీలో భారత్ జోడో న్యాయ్ యాత్ర కొనసాగుతుంది. అంతకుముందు వయనాడ్ ప్రాంతంలో ఏనుగుల దాడిలో చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించారు రాహుల్‌గాంధీ. వారికి రావాల్సిన ఎక్స్‌గ్రేషియా త్వరగా అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో ఏనుగుల కదలికలను తెలిపే రాపిడ్ యాక్షన్ టీమ్‌ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఇక్కడ మెడికల్ కాలేజీ అవసరం ఉందని తెలిపారు రాహుల్‌గాంధీ.

## సూర్యాపేటలో మరో గురుకుల విద్యార్థిని ఆత్మహత్య

మొదటి పేజీ తరువాయి...

పాల్పడింది. హోం సిక్ లీవుల్లో ఇంటికి వెళ్లిన పదో తరగతి విద్యార్థిని తన ఇంట్లోనే శనివారం (ఫిబ్రవరి 17) ఆత్మహత్య చేసుకుంది. అసలేం జరిగిందంటే.. సూర్యాపేటలో జిల్లా మోతె మండలం బుర్కచర్ల గ్రామానికి చెందిన ఇరుగు ఆనంద్, జ్యోతి దంపతుల కుమార్తె అస్మిత (15). అస్మిత ఇమాంపేట ఎస్సీ గురుకుల పాఠశాలలో పదో తరగతి చదవుతుంది. అయితే ఫిబ్రవరి 10న అదే గురుకుల స్కూల్‌లో ఇంటర్మీడియట్ సెకండియర్ చదవుతున్న విద్యార్థిని వైష్ణవి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఈనేపథ్యంలో విద్యార్థులందరినీ వారి ఇళ్లకు పంపించారు. పాఠశాలలో ఉన్న విద్యార్థులు భయాందోళనకు గురికాకుండా ఉండటానికి 4 రోజులపాటు హోం సిక్ సెలవులు ఇచ్చారు. దీంతో అస్మిక కూడా తల్లిదండ్రులతో తమ ఇంటికి వచ్చింది. సోమవారం తరగతులు పున:ప్రారంభం కానున్నాయని, రెసిడెన్షియల్ పాఠశాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండమని అస్మితకి తల్లి జ్యోతి చెప్పింది. అనంతరం రోజువారీ లానే అస్మిక తల్లి శనివారం ఉదయం కూలి పనికి వెళ్లిపోయింది. సాయంత్రం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లో ఫ్యాన్‌కి అస్మిత ఉరి వేసుకుని కనిపించింది. దీంతో అస్మిక మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు ప్రారంభించారు. బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వచ్చే రెండు నెలల్లో విద్యార్థులకు పరీక్షలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దేశ వ్యాప్తంగా పలు చోట్ల విద్యార్థులు పరీక్షల భయంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. లక్నోలో మరో ఘటన.. ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసైన 12వ తరగతి విద్యార్థి మహ్మద్ డేనియల్ ఆదివారం ఉదయం 5.53 గంటలకు ఉరివేసుకుని మృతి చెందాడు. తాను చేసిన తప్పులు క్షమించరానివని, పశ్చాత్తాపంతో షాకింగ్ నిర్ణయం తీసుకుంటున్నానని, క్షమించమని సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు. ఒడిషా సెంట్రల్ యూనివర్శిటీ కోరాపుట్‌లో ఓ విద్యార్థిని తన హాస్టల్ గదిలో శవమై కనిపించింది. ఆమె తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తండ్రి తపన్ కుమార్ దాస్ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌లో సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.

## పంజాబ్‌లో ఒంటరి పోరు

మొదటి పేజీ తరువాయి...

ఎటువంటి బేధాభిప్రాయాలు, వివాదం కానీ లేవు' అని కేజ్రీవాల్ తెలిపారు. ఇండియా కూటమిలో భాగంగా ఢిల్లీలో సీట్లపంపకంపై చర్చలు చివరికి వచ్చాయని తెలిపారు. 'ఢిల్లీలో ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్‌తో చర్చలు జరుపుతున్నాం. ఢిల్లీలో ఇరుపార్టీల మధ్య సీట్ల పంపిణీ కసరత్తు జరుగోతోంది. ఢిల్లీలో కాంగ్రెస్, ఆప్ మధ్య పొత్తులేకపోతే బీజేపీకి తేలిక అవుతుంది' అని కేజ్రీవాల్ అన్నారు. ఇక.. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఏడు సీట్లు గెలుచుకున్న విషయం తెలిసిందే. 2014 లోక్‌సభ ఎన్నికల్లో కూడా ఏడు స్థానాల్లో బీజేపీ గెలుపొందిన సంగతి తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల్లో పంజాబ్‌లోని 13 సీట్లలో తాము ఒంటరిగా పోటీ చేస్తామని రాష్ట్ర సీఎం భగవంత్‌సింగ్ మాన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆప్ నిర్ణయాన్ని సైతం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ప్రతాప్ సింగ్ బజ్వా స్వాగతించారు. కాంగ్రెస్ పార్టీ కూడా పంజాబ్‌లో ఒంటరిగానే బరిలోకి దిగాలనుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.



## తెలంగాణ అభివృద్ధికి త్వరలో 2050 మెగా మాస్టర్ ప్లాన్

మొదటి పేజీ తరువాయి...

ప్రాంతమని స్పష్టం చేశారు. గత ముప్పై ఏళ్లలో రాజకీయాలు ఎలా ఉన్నా హైదరాబాద్ నగర అభివృద్ధి కొనసాగిందని సీఎం గుర్తు చేశారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి గత ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను కొనసాగిస్తూనే, మరింత ఉన్నతంగా నగరాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తెలంగాణ అభివృద్ధికి మెగా మాస్టర్ ప్లాన్ తీసుకొస్తామని తెలిపారు. త్వరలో 2050 మెగా మాస్టర్ ప్లాన్ తీసుకు రాబోతున్నట్లు ప్రకటించారు. అర్బన్, సెమీ అర్బన్, రూరల్ మూడు భాగాలుగా అభివృద్ధిని ముందుకు తీసుకెళతామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలోని 25వేల ఎకరాల్లో హెల్త్, స్పోర్ట్స్, కాలుష్య రహిత పరిశ్రమలతో ఒక సిటీని ఏర్పాటు చేయబోతున్నామని సీఎం తెలిపారు. మెట్రో రద్దు కాలేదన్న సీఎం, ప్రజలకు ఉపయోగపడేలా మెట్రో విస్తరణ చేయబోతున్నామన్నారు. ఫార్మా సిటీలు కాదు. ఫార్మా విలేజ్ లు ఏర్పాటు చేస్తామన్నారు. అపోహలు వద్దు. మా ప్రభుత్వానికి స్పష్టమైన విధానం ఉందని సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. అనుభవజ్ఞులు, నిపుణుల సలహాలతో ముందుకెళతామన్నారు. గతంలో సృష్టించిన సమస్యలను పరిష్కరిస్తూ, భవిష్యత్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సీఎం రేవంత్ ప్రకటించారు. ఆలోచించి నిర్ణయం తీసుకోవడం మా విధానం అన్న ముఖ్యమంత్రి.. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.



## అగ్రి టెక్ సౌత్ -2024 ప్రదర్శనకు విశేష స్పందన

మొదటి పేజీ తరువాయి...

ప్రోత్సహించడంతోపాటు పారిశ్రామిక విభాగం రైతులతో ఒప్పందాలు కుదుర్చుకొని మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు పండించిన ధరకు కనీసం మద్దతు ధర ఇచ్చినప్పుడే వ్యవసాయానికి భవిష్యత్తు ఉంటుందని జిల్లా, మండల స్థాయిలో ఇలాంటి ప్రదర్శనలు నిర్వహించి గ్రామీణ యువతకు వ్యవసాయం పట్ల ఉత్సాహం చూపెట్టడానికి ప్రోత్సాహకాలు అందించినప్పుడే వ్యవసాయం పండుగలా ఉంటుందని నిర్వాహకులు రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేసిన విత్తన, యాంత్రికరణ, శాస్త్రవేత్తల నూతన పొంగడాల ప్రదర్శనలు రైతులకు ఎంతో దోహదపడే విధంగా ఉన్నాయని రైతులు సంతోషం వ్యక్తం ప్రభుత్వాలు రైతులకు వ్యవసాయ రంగ పరిశ్రమలు, విత్తనాలు, ఎరువులు, పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వటానికి ఒప్పందాలు కుదుర్చుకుంటే మంచి ఫలితాలు ఉంటాయని ప్రదర్శనలో చర్చ జరిగింది.ఈ సందర్భముగా ఇక్కడ వ్యవసాయ , అనుభ%శీ%ధ రంగాలకు సంబంధించి ప్రవేట్ కంపెనీలు ప్రభుత్వ విభాగాలు ఏర్పాటు చేసిన లేదా ప్రదర్శనకు ఉంచిన స్టాల్స్ ని సందర్శించడం జరిగినది. ఈ ప్రదర్శనలో వివిధ కంపెనీలకు చెందిన డ్రోన్ పరికరాలు, లేజర్ గైడెడ్ పరికరాలు, రోబోటిక్ యంత్రాలు, సోలార్ పరికరాలు, ఆధినిక ట్రాక్టర్లు మరియు పనిముట్లు, సోలార్ సంబంధిత పనిముట్లు వ్యవసాయ ఉత్పాదకాలు, క హైదరాబాద్ కేంద్రమూగ %ఎఱఱ% నిర్వహిస్తున్న ఈ ప్రదర్శన ఇక ముందు జిల్లా కేంద్రాలలో, మండల కేంద్రాలలో దాకా రైతు వేదికలదాకా తీసుకెళ్లినట్లైతే ఈ విజ్ఞానాన్ని రైతుల ముంగిటకు తీసుకెళ్ళి అవకాశం కలదు అన్నీ అన్నారు అప్పుడే ప్రయోగాయశాల పరిశోధన ఫలితాలు రైతులకు అందుతాయి అన్నారు ప్రపంచములో ఎక్కడ అత్యుత్తమ టెక్నాలజీ లభించిన అది తెలంగాణ రాష్ట్ర రైతులకు అందుబాటులోకి వచ్చే విధంగా ఇక్కడ పారిశ్రామిక వ డ్రిప్ టెక్నాలజీ , ప్రవేశ పెట్టిన ఆయిల్ పామ్ పంట రైతులకు ఎంతో లాభం చేకూర్చిందని తెలియజేసారు. అదే విధంగా మనం తీసుకొచ్చే ఏ పరిజ్ఞానం అయినా చిన్న, సన్నకారు రైతులను దృష్టిలో ఉంచుకొని వారికి ప్రయోజనకర%శీ%గా ఉండేటట్లు చూడాలని కోరారు అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం , తమ యొక్క ముఖ్య ఉద్దేశ్యము రైతు మోహంలో ఆనందం చూడాలని దానికి తగ్గట్లు ప్రతి ఒక్కరు అనగా శాస్త్రవేత్తలు, ఆవిష్కరణకర్తలు, కంపెనీలు, అధికారులు కృషి చెయ్యలని విజ్ఞప్తి చేశారు. మీ అందరి సహకారాలతో వ్యవసాయ రంగములో గుణాత్మకమైన మార్పులు తీసుకురాగల నమ్మకం తనకుందని ఆశాభావం వ్యక్తం చేశార అన్నీ రైతు వేదికలలో దృశ్య మాధ్యమములు ఏర్పాటు వంటివి రానున్న కాలంలో చేపడుతారని తెలియచేసారు. ఈ సందర్భముగా , భారత పరిశ్రమల సమాఖ్య చైర్మన్ శేఖర్ రెడ్డి , కోరమండల్ తెలుగు రాష్ట్రాల ఉపాధ్యక్షులు జివి సుబ్బారెడ్డి లు రైతులకు డ్రాలో వచ్చిన వెండి బిల్లలను అందజేశారు ఈ సదస్సులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిజిఎం (వ్యవసాయ విభాగం శంతన్, ఛైర్మన్, స్టింగ్ కమిటీ, అనిల్ కుమార్, మాజీ చైర్మన్ భారత పరిశ్రమల సమాఖ్య సౌత్ అధికారులు, తెలంగాణ జిల్లాల నుంచి వచ్చిన రైతులు అధికారులు పాల్గొన్నారు.

## మేడారం జాతర కోసం హెలికాప్టర్ ట్యాక్సీలు

మేడారం, ఫిబ్రవరి, 18 (ప్రభాత ఉదయం): మేడారం మహా జాతరను ఇక రైలు, ఆర్టీసీ బస్సు, ప్రైవేటు వెహికిల్స్‌లో కాకుండా.. హెలికాప్టర్ ట్యాక్సీలో వెళ్లి వీఐపీ దర్శనం చేసుకుని రావొచ్చు. ఇందుకోసం రాష్ట్ర పర్యాటక శాఖ బెంగళూరుకు చెందిన తుంబీ ఏవియేషన్‌తో డీల్ కుదుర్చుకుంది. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం. ఈ వనతీర్థానికి మన రాష్ట్రంతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పోటెత్తుతారు. రెండేళ్లకు ఒకసారి జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు రాష్ట్రం నలుమూలల నుంచి పెద్దమొత్తంలో భక్తులు వస్తారు. ఈ నెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఈ జాతర జరుగుతుంది. లక్షల సంఖ్యలో భక్తులు వస్తారు. ప్రభుత్వం కూడా భక్తులకు ఇబ్బంది కలుగకుండా అన్ని రకాల వసతుల ఏర్పాటుకు చేస్తున్నది. ముఖ్యంగా భక్తులను మేడారం జాతరకు తీసుకెళ్లడానికి రైలు, బస్సుల సేవలను పెంచుతున్నది. మేడారం జాతర కోసం ప్రత్యేకంగా కొన్ని రైళ్లను పెంచుతున్నట్టు కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి వెల్లడించారు. కాగా, మేడారం జాతర కోసం అదనంగా సుమారు 6,000 ఆర్టీసీ బస్సులను దింపుతున్నట్టు ప్రభుత్వం తెలిపింది. జాతర రోజుల్లో వాహనాల రద్దీ విపరీతంగా ఉంటుంది. చాలా సార్లు కొన్ని కిలోమీటర్ల దూరంలోనే వాహనాలను నిలిపేసి వెళ్లాల్సి వస్తుంది. ఎందుకంటే వాహన శ్రేణి చాలా దూరం వరకు నిలిచి ఉంటుంది.కేవలం రోడ్డు మార్గంలోనే కాదు.. ఇక పై ఆకాశ మార్గంలోనూ మేడారం వెళ్లడానికి ఏర్పాట్లు జరిగాయి. హెలికాప్టర్ ట్యాక్సీ సేవలు ప్రారంభించింది. బెంగళూరుకు చెందిన తుంబి ఏవియేషన్ ఆపరేటర్లు ఈ ట్యాక్సీ హెలికాప్టర్లను రంగంలోకి దించింది. మేడారం జాతరకు ట్రిప్ వేయడానికి ఒక్కరికి రూ. 28,999 చార్జి తీసుకుంటున్నారు. ఈ చార్జీలోనే హెలికాప్టర్ ట్యాక్సీలో వెళ్లిన భక్తులకు వీఐపీ దర్శనం లభిస్తుంది. ఒక వేళ ఆ గిరి జాతరను విహంగ వీక్షణం గావించాలనుకుంటే ఒకరికి రూ. 4,800 అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. అప్పుడు హెలికాప్టర్‌లో ఆ మహా మేడారం జాతరను ఆకాశంలో నుంచి చూసే అవకాశం ఉంటుంది. ఈ హెలికాప్టర్ ట్యాక్సీ టికెట్ బుకింగ్ కోసం, ఇతర వివరాలు తెలుసుకోవడానికి 74834 33752, 04003 99999 నెంబర్లకు కాల్ చేయవచ్చు. లేదా.. ఆన్‌లైన్‌లో infor@helitaxi.comలో వివరాలు పొందవచ్చు. రాష్ట్ర పర్యాటక శాఖ ఈ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని ఈ హెలికాప్టర్ ట్యాక్సీ సేవలు అందిస్తున్నది. ఈ బుకింగ్ వ్యవహారం ములుగు జిల్లా కలెక్టర్ త్రిపాఠి పర్యవేక్షణలో ఉంటుందని తెలిసింది.





శిరీష - అరుణ్ కుమార్ ల వివాహ వేడుకలకు హాజరైన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే తోలుకంటి ప్రకాష్ గౌడ్



రోహిత్-ఐశ్వర్య ల వివాహ వేడుకల్లో రాజేంద్రనగర్ మండల గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం ప్రతినిధులు



రోహిత్-ఐశ్వర్యలను ఆశీర్వదిస్తున్న రోహిత్ తల్లి దండ్రులు కొక్కు శ్రీనివాస రావు - కొక్కు నాగసీత లు

# అంగరంగ వైభవంగా రోహిత్-ఐశ్వర్యల వివాహ వేడుక


సికింద్రాబాద్, ఫిబ్రవరి18(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ హైదర్ గూడ వాస్తవ్యులు కొక్కు నాగ సీత - కొక్కు శ్రీనివాసరావు ల పెద్ద కుమారుడు రోహిత్ వివాహము ఆదివారం కీర్తిశేషులు మూడికే రామ్మోహన్, మాధవి మోహన్ ల ప్రథమ పుత్రిక ఐశ్వర్య తో హైదరాబాద్ సిక్ విలేజ్ గాయత్రి గార్డెన్స్ లో అంగరంగ వైభవంగా జరిగింది. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణ ల తో వివాహ వేడుక జరిగింది. వివాహ వేడుకలో ఇరు కుటుంబాలకు చెందిన వందలాది మంది బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.



రోహిత్ - ఐశ్వర్య పెళ్లి వేడుక



అరుంధతీ నక్షత్రాన్ని చూస్తున్న వధూవరులు



రోహిత్-ఐశ్వర్యలను ఆశీర్వదిస్తున్న బంధువులు



పెళ్లి వేడుకలో రోహిత్ సోదరుడు రోహన్

## బీజేపీ నాయకులు జోగు రవికి మాతృ వియోగం



జె. వెంకటమ్మ

బుద్వేల్, ఫిబ్రవరి18(ప్రభాత ఉదయం) : బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ దళిత మోర్చ కన్వీనర్ జోగు రవి మాతృమూర్తి జె. వెంకటమ్మ(65) ఆదివారం ఉదయం గుండెపోటు తో మరణించారు. ఆమెకు నలుగురు కుమారులు ఒక కుమార్తె సంతానం. పెద్ద కుమారుడు జోగు రవి బీజేపీ నాయకుడుగా ఉన్నారు. వెంకటమ్మ మరణవార్త గురించి తెలుసుకున్న వివిధ పార్టీల నాయకులు ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆదివారం సాయంత్రం గగన్ పహాడ్ లో వెంకటమ్మ అంత్యక్రియలు జరిగాయి.



## కబడ్డీ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు పంపిణీ

గద్వాల, ఫిబ్రవరి18(ప్రభాత ఉదయం)ధరూర్ మండలం పెద్ద చింతరేవుల గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ విజేతగా మూలమల్ల జట్టు నిలిచింది. శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజామున వరకు కబడ్డీ టోర్నమెంట్ కొనసాగగా ఫైనల్ లో మూలమల్ల, భీంపురం జట్లు తలపడగా మూలమల్ల జట్టు విజేతగా నిలిచింది. మూలమల్ల జట్టుకు దాత జెడ్పీ చైర్ పర్సన్ సరిత రూ.30,000, రెండో బహుమతి భీంపురం జట్టుకు దాత కాంగ్రెస్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి రూ.20,016, మూడో బహమతి విజేత తమిళనాడు జట్టుకు దాత నరేందర్ రెడ్డి రూ.15,016, నాలుగో బహుమతి విజేత రేవులపల్లి జట్టుకు దాత శ్రీకాంత్ రెడ్డి రూ.10,016 అందజేశారు.



కోరని ప్రసాద్(అధ్యక్షుడు)



కోరని వరప్రసాద్ (ప్రధాన కార్యదర్శి)



కోరని రాజ్ కుమార్ (ఉపాధ్యక్షుడు)

## బుద్వేల్ అరుంధతి సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా కోరని ప్రసాద్ ఎన్నిక

బుద్వేల్, ఫిబ్రవరి18(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ అరుంధతి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గా కోరని ప్రసాద్ విజయం సాధించారు. ఆదివారం అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో అధ్యక్షునిగా కోరని ప్రసాద్, ఉపాధ్యక్షునిగా కోరని రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా న్యాయవాది కోరని వర ప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా నాగిరెడ్డి గూడెం నరేష్, కోశాధికారిగా గోల్కొండ చందులు విజయం సాధించారు. ఈ సందర్బంగా అధ్యక్ష , ఉపాధ్యక్షులు కోరని ప్రసాద్, కోరని రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కోరని వరప్రసాద్‌లు మాట్లాడుతూ.. తమపై ఎంతో నమ్మకముతో ఓట్లు వేసి గెలిపించిన బుద్వేల్ బస్తీ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా బస్తీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మాజీ తాజా కమిటి సభ్యుల సలహాలు సూచనలు పాటిస్తూ బస్తీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ ఎన్నికలను బస్తీ పెద్దలు కోరని అర్జున్, కొత్వాల్ గూడెం దేవదానం, కోరని దాస్, కే.ఎల్.బాబు, గుంటి సత్యం ఆధ్వర్యంలో జరిగాయి.



తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సిరిసిల్ల రాజయ్య ను కలసి శుభాకాంక్షలు తెలుపుతున్న టీ పీసీసీ కో ఆర్డినేటర్ మిద్దె శ్రీనివాసులు



తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎస్. సుధీర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలుపుతున్న టీ పీసీసీ కో ఆర్డినేటర్ మిద్దె శ్రీనివాసులు



శిరీష - అరుణ్ కుమార్ ల వివాహ వేడుకలకు హాజరైన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే తోలుకంటి ప్రకాష్ గౌడ్



శిరీష - అరుణ్ కుమార్ వివాహ వేడుకలకు హాజరైన చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి, తదితరులు



వివాహ వేడుకలలో సమ్మెట జైపాల్, సమ్మెట శ్రీనివాస్, అప్పారెడ్డి గూడెం భీమయ్య, నర్సింహ తదితరులు



వధూవరులను ఆశీర్వదిస్తున్న బంధువులు

## బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితుల మధ్య డాక్టర్ శిరీష-అరుణ్ కుమార్‌ల వివాహం

బుద్వేల్, ఫిబ్రవరి18(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ కాటేదాన్ నేతాజీ నగర్ వాస్తవ్యులు సమ్మెట స్వామి, సమ్మెట సంతోష ల కుమార్తె డాక్టర్ శిరీష వివాహము ఆదివారం బి. పాములేటి, బి వెంకటలక్ష్మి ల కుమారుడు అరుణ్ కుమార్ తో ఘనంగా జరిగింది. పెళ్లి వేడుకలో వేలాది మంది బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు. వివాహ వేడుకలకు చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి , రాజేంద్రనగర్ ఎమ్మెల్యే తోలుకంటి ప్రకాష్ గౌడ్ లు హాజరైనారు. పెళ్లి కుమార్తె డాక్టర్ శిరీష చిన్నాన్న సమ్మెట జైపాల్ దగ్గరుండి ఏర్పాట్లను పరిశీలించారు.

# శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి వారికి పట్టు వస్త్రాలు తయారికి శ్రీకారం




శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామికి పట్టు వస్త్రాలు తయారు చేస్తున్న చేనేతలు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18(ప్రభాత ఉదయం) చారిత్రాత్మక గద్వాల శ్రీ భూలక్ష్మి స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరగటానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 21 నుండి 27 వరకు నిర్వహిస్తున్న నేపథ్యంలో స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు గద్వాల పద్మశాలి సంఘం మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ శ్రీకారం చుట్టింది. గద్వాల పట్టు వస్త్రాలను మగ్గం మీద తయారుచేసి స్వామివారికి సమర్పించేందుకు చేనేత కార్మికులు ఈ ఏడాది నుండి శ్రీకారం చుట్టారు. ప్రతి ఏడాది తిరుమల తిరుపతి వెంకన్న బ్రహ్మోత్సవాలకు గద్వాల నుండి ఏరువాడ జోడు పంచెలు చేనేత కార్మికులు నియమ నిష్టతో తయారుచేసి పంపుతుండటం ఆనవాయితిగా మారింది. అదే మాదిరిగా గద్వాలలోని శ్రీభూలక్ష్మి చెన్నకేశవ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు శ్రీకారం చుట్టినట్లు చేనేత సంఘం నాయకులు పేర్కొన్నారు. శ్రీభూలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో గల రామాయంలో ప్రత్యేక మగ్గం ఏర్పాటు చేసి పట్టు వస్త్రాలు తయారు చేస్తున్నారు. ఇప్పటికే అమ్మవారి వస్త్రాలు తయారు చేసినట్లు, స్వామి వారి పట్టుపంచెల తయారి త్వరలో పూర్తవుతుందని, ఈనెల 21నుంచి ప్రారంభంకానున్న స్వామి వారి బ్రహ్మోత్సవాలకు సమర్పించనున్నట్లు, విద్వత్ గద్వాల శ్రీ భూలక్ష్మి శ్రీ చెన్నకేశవ స్వామి నామకరణం చేసినట్లు పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి అక్కల శాంతారామ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగండ్ల శ్రీహరి, సాకరామం, దిద్ది వెంకటేష్ ,అక్కల సురేష్, కొంగరి వినయ్, కొంగరి రుక్మాంగదర్, గడ్డం రఘు, భోగం తాయేశ్వరి ,శ్రీరామ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## కరాటే ఆత్మ రక్షణకు..
# ఆరోగ్యానికి అవసరం

కొత్తకోట, ఫిబ్రవరి 18(ప్రభాత ఉదయం) కరాటే ఆత్మ రక్షణకు..ఆరోగ్యానికి అవసరమని మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.ఆదివారం కొత్తకోట పట్టణానికి చెందిన గాడ్స్ ఆన్ వారియర్స్ షోతో ఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు కొమ్ము భరత్ భూషణ్,ఖాజా మైనోద్దిన్,కో ఆప్షన్ సభ్యులు జేఎం మిషేక్,మాజీ ఉప సర్పంచ్ ఎన్ జె బోయెజ్, మాజి కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ లతీఫ్,కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సలీం ఖాన్, బి ఆర్ ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు ఎండి బాబా,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు డాక్టర్ సాజిద్ అలీ లు అన్నారు. గాడ్స్ ఆన్ వారియర్స్ షోతో ఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యం లో పాత జూనియర్ కళాశాలలో జరిగిన మాస్టర్ అబ్దుల్ నబీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ..కరాటే పోటీలకు అంతర్జాతీయ స్థాయిలో ప్రాధాన్యత లభించిందని.. ఒలంపిక్ లో కరాటేకు ప్రత్యేక ప్రాధ్యాన్యత లభించిందని..బాలికలు సైతం కరాటే పోటీలు నేర్చుకోవడానికి ముందుకు రావడం శుభ పరిణామమని..మహిళల ఆత్మ రక్షణకు కరాటే ఒక వరంలా పనిచేస్తుందనిలి అన్నారు. అనంతరం కరాటే లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్టులను ప్రధానం చేసి అభినందించారు.ఇదిలా ఉండగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి చెందిన 'గాడ్స్ ఆన్ వారియర్ కరాటే మాస్టర్ రఫీ ఉల్లా ఖాద్రీ కి' కౌన్సిలర్ ఖాజా మైనో ద్దిన్ శాలువాతో సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాల్ రెడ్డి,పట్టణ మైనారిటీ ప్రచార కార్యదర్శి ఎండి జహీర్,కరాటే మాస్టర్లు, జాఫర్ సాదిక్ జి హరీష్ యాదవ్,కైసర్, ఎండి జాంగిర్ ఇంతియాజ్ అంజి , కార్తికేయ లాస్య పవన్ తేజ్ యాదవ్ లతో పాటు కరాటే విద్యార్థులు పాల్గొన్నారు





## పేద విద్యార్థినికి
# ల్యాప్ టాప్ బహుకరణ

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18(ప్రభాత ఉదయం) ప్రతిభకు పేదరికం అడ్డు రాదని నిరూపించింది ఓ పేద విద్యార్థిని. గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం తనగల గ్రామానికి చెందిన కీర్తన చిన్నతనములోనే తండ్రి చనిపోయినా పట్టుదలతో చదువుల మీద ఆసక్తి కలిగి, ప్రస్తుతం మేడ్చల్ లోని దూలపల్లి లోని టిమార్టిన్స్ఇంజనీరింగ్ కాలేజ్ లో బీటెక్ చివరి సంవత్సరం చదువుతోంది.కీర్తన విద్యార్థినికి పై చదువుల నిమిత్తం ల్యాబ్ టాప్ అవసరమున్న నేపథ్యంలో కుటుంబ సభ్యులు సమకూర్చే ఆర్థికస్తోమత లేకపోవడంతో విద్యార్థిని కీర్తనను సామాజిక బాధ్యత గద్వాల టీంను ఆశ్రయించగా తక్షణమే సామాజిక బాధ్యతగాభావించి,స్పందించి టీం సభ్యురాలు మల్లేశ్వరి( సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, అంబర్ పేట) చేతుల మీదుగా విద్యార్థిని కీర్తనకుల్యాబ్ టాప్ ను అందజేశారు. ఈకార్యక్రమంలో విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ జుబేరుద్దీన్, రామాంజనేయులు,శాంతారాం, సంజీవ్, అశోక్, తదితరులుపాల్గొన్నారు.




# తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ముతా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కె.శ్రీహరి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18(ప్రభాత ఉదయం)తైక్వాండో వల్ల విద్యార్థులకు ఆత్మరక్షణతో పాటు ఆరోగ్యం అభిస్తుందని, అదే విధంగా ఉద్యోగాల్లోరిజర్వేషన్ కూడా ఉంటుందని తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ముతా శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అక్షయ బంకెట్ హాల్ లో రాష్ట్ర స్థాయి తైక్వాండో నూతన కార్యవర్గాన్ని ఎనుకున్నారు. ఎన్నికల అబ్జర్వర్ గా పి. అచ్యుత్ రెడ్డి, ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా న్యాయవాది ఎ.శరత్ చంద్ర వ్యవహరించారు. ఈ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎనుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ముతా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కె.శ్రీహరి, టెక్నికల్ చైర్మన్ గా వెంకటస్వామి, టెక్నికల్ డైరెక్టర్ లు గా మల్లికార్జున్ గౌడ్, రామాంజనేయులు, కోశాధికారిగా సంతోష్, తెలంగాణ స్టేట్ ఆఫీస్ సెక్రటరీగా రాజ్ కుమార్, కార్యదర్శులను, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ... ఆడ పిల్లలకు ఈ క్రీడ చాలా అవసరమన్నారు. వారిని వారిని రక్షించుకోవడానికి తోడ్పడుతుందన్నారు. తైక్వాండో ఉద్యోగాల భర్తీలో రెండు శాతం రిజర్వేషన్ను కల్పిస్తుందన్నారు. పిల్లలకు తైక్వాండో శిక్షణ ఇప్పించాలని సూచించారు.

## బాధిత కుటుంబానికి సహాయం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు
# ఇల్లు దగ్ధమైన కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

కొత్తకోట, ఫిబ్రవరి 18(ప్రభాత ఉదయం) దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని 5వ వార్డుకు చెందిన ఉల్లెకాని గట్టు యాదవ్ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు పూర్తిగా దగ్ధం అయింది. ఈ అగ్ని ప్రమాదంలో లక్షలలో ఆస్తి నష్టం జరిగింది. అగ్ని ప్రమాదం జరిగిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు.ఎమ్మెల్యే జిఎంఆర్ వెంటనే స్పందించి బాధ్యత కుటుంబానికి ఆర్థిక సాయం చేయమని సూచించారు. వెంటనే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి పదివేల రూపాయలు , 25 కిలోల బియ్యం అందజేశారు. ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రభుత్వ అధికారులను సంఘటన జరిగిన ఇంటికి పంపించి వివరాలు సేకరించి బాధ్యత కుటుంబాన్ని ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.భవిష్యత్తులో ప్రభుత్వం బాధ్యత కుటుంబానికి పథకాలు అమలు చేస్తామని ఎమ్మెల్యే జిఎంఆర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, దేవరకద్ర నియోజకవర్గం నాయకులు, జిల్లా నాయకులు, మండలం నాయకులు, పట్టణ నాయకులు, ఎన్,ఎస్, యు,ఐ నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.




# మల్దకల్ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న గద్వాల మున్సిపల్ చైర్మన్ కేశవ్

మల్దకల్, ఫిబ్రవరి 18(ప్రభాత ఉదయం) మల్దకల్ మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ శ్రీ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని ఆదివారం గద్వాల మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ దర్శించుకున్నారు. మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవకు ఆలయ అధికారులు మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి తీర్ద ప్రసాదాలు స్వీకరించి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం దేవాలయ చైర్మన్ ప్రహల్లాద రావు చైర్మన్ మున్సిపల్ చైర్మన్ కు స్వామి వారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి ఆలయ చరిత్రను వివరించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీను, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రంజిత్ కుమార్ గోనెగండ్ల జగదీష్, వడ్డేకృష్ణ వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

# బాలయ్య యువసేన ఆధ్వర్యంలో తారకరత్న ప్రథమ వర్ధంతి

**ఎన్ టి ఆర్ భవన్ లో రక్తదానం, అన్నదానం నిర్వహించిన బాలయ్య అభిమానులు**



కూకట్పల్లి,ఫిబ్రవరి18 (నమస్తే ఉదయం) సినీహీరో స్వర్గీయ నందమూరి తారకరత్న ప్రథమ వర్ధంతి సందర్భంగా కే పి హెచ్ బి బాలయ్య యువసేన ఆధ్వర్యంలో, జే ఎన్ టి యు సర్కిల్ ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది. అనంతరం సెక్యూరిటీ సిబ్బందికి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఎన్ టి ఆర్ భవన్ లో రక్తదాన కార్యక్రమం మరియు గ్రేస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు అట్లూరి దీపక్, షేక్ సత్తార్, కొల్లూరి శ్రీనివాస్, మదన్మోహన్, కర్నాటి కొండలరావు, పవన్ మార్ని, రామకృష్ణ పొట్లూరి, రాజేష్ పొట్లూరి, వినయ్ చావా, కోటి ఆతోటి, కాకర్ల గోపికృష్ణ, కిషోర్ కొర్రపాటి, ఆనంద్, జగదీష్, జీవన్, నవీన్, యశ్వంత్, వెంకట్, హనుమంతు, నందమూరి అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# చిన్నారులను ఆశీర్వదించిన నాయకులు

కొత్తకోట, ఫిబ్రవరి 18(ప్రభాత ఉదయం) కొత్తకోట లోని శ్రీకోటిలింగేశ్వరదత్త ఆలయ ప్రధానకార్యదర్శి రుమాళ్ళశేఖర్ మనుమరాలు నందిక ,మనుమడు మణితేజ్ పుట్టు వస్త్రాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వనపర్తి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ జి.వామన్ గౌడ్ , మాజీ జడ్ పి టి సి పి విశ్వేశ్వర్ , కొత్తకోట మండల సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి, ఎమ్మెల్యే సతీమణి జి.కవితా మధుసూదన్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి పి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజు విగ్రహ ప్రతిష్టకు మాజీ ఎమ్మెల్యే ఆల లక్ష విరాళం

కొత్తకోట, ఫిబ్రవరి 18(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణంలో ఏర్పాటు చేయ నున్నారు శ్రీ ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన కోసం దేవరకద్ర మాజీ శాసనసభ్యులు ఆలా వెంకటేశ్వర్ రెడ్డి లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఆదివారం శివాజీ విగ్రహ ప్రతిష్టాపన హిందూ వాహిని కార్యకర్తలు శ్రీకాంత్ యాదవ్,హరి సింగ్,శివ లకు నగదు బిఆర్ఎస్ నాయకులు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ ,మున్సిపల్ చైర్ పర్సన్ సుకేశిని విశ్వేశ్వర్ ,ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ ,సిడిసి చైర్మన్ చెన్నకేశవరెడ్డి ,మాజీ సిడిసి చైర్మన్ జగన్మోహన్ రెడ్డి , మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, కొత్తకోట మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి ,వైస్ ఎంపీపీ వడ్డె శ్రీనివాసులు ,కౌన్సిలర్ చింతలపల్లి సంధ్యా రవీందర్ రెడ్డి,కో ఆప్షన్ సుజాత శ్రీనివాసులు,వసిమ్ ఖాన్,ఉద్యమకారులు గులాబీ గోవిందు,పాపయ్య గారి రవీందర్ రెడ్డి,ఏసు ,తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ.. అభివృద్ధికి కృషి చేస్తా

**శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్**



సమావేశంలో మాట్లాడుతున్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్

కూకట్పల్లి,ఫిబ్రవరి18 (ప్రభాత ఉదయం) ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలోని మియపూర్ డివిజన్ పరిధిలో ఎం.ఏ నగరలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి, స్థానిక ప్రజలతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ... నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో పర్యటనలు చేపట్టి దశలవారీగా సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ప్రజా పాలనకు నిదర్శనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను సాగిస్తుందని , రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు విధాలుగా అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఇలియస్ షరీఫ్, వీరేందర్ గౌడ్, నల్ల సంజీవ రెడ్డి, మనెపల్లి సాంబశివరావు, ప్రతాప్ రెడ్డి, నడిమిట్టి కృష్ణ, శంకర్, ప్రభాకర్, తుడుము అనిల్ కుమార్, రాములు, యాదగిరి, రవి కుమార్ గౌడ్, గిరి,అసిఫ్,సుమన్,సురేష్,రాంబాబు,నరేందర్ ముదిరాజ్, బాలు, నవీన్, ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్, సత్యరాజ్, రాఘవేంద్ర, నర్సింహా, నరేష్, హరీష్, మహిళలు ప్రియదర్శిని, అనిత, విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.